చీకటిపడింది.

అడవిలో కొండల మధ్యన చిన్న రైలుస్టేషను.

రెండు రోజులనించి కుంభవృష్టిగా ఎడతెరిపి లేకుండా కురిసిన వాన వెలిసినా ఆకాశం ఇంకా మబ్బుమబ్బుగానే ఉంది. తేమగాలులు వీస్తున్నాయ్. చెమ్మగాలితో మరింత చిక్కబడిన కార్తీకమాసపు చలి వొణికించేస్తోంది.

# రుద్రనేత్రం

## అల్లం శేషగిరిరావు

ప్లాట్‌ఫారం నిర్మానుష్యంగా ఉంది.

చంద్రుని వెన్నెల మబ్బుల చాటునుంచి అప్పుడప్పుడూ నీరసంగా పొడగట్టి చీకటిలో పొగలా విస్తరించుకున్న మంచులో జీర్ణించుకుపోతోంది. ప్లాట్‌ఫారం చివరన చింతచెట్టు కింద రాక్షసి బొగ్గుతోనూ, పాతస్లీపర్ చెక్కల తోనూ సెగమంట వేసుకుని రైల్వే కూలీలు చలికాగుతున్నారు.



స్టేషను మాస్టరు గదిలోనుంచి ఫోను ఎడతెరిపి లేకుండా మోగుతోంది. నైటు డ్యూటీలో ఉన్న చిన్న మేష్టరు మళయాళీ యాసతో "హలో...." మని వాటిని రిసీవ్ చేసుకుంటున్నాడు.

యార్డులో రైలింజను ఒగరుస్తూ షంటింగ్ చేస్తోంది. పాయింట్స్‌మేన్ చేతిదీపం ఊపుతూ రంగులు మారుస్తూ, సిగ్నల్స్ ఇస్తున్నాడు. వేగన్ల కుదుపులాట కప్లింగ్‌ల శబ్దాలు పాయింట్స్ మారుస్తున్నప్పుడు "గక్! గక్!" మనే శబ్దాలు చలి కాచుకుంటున్న కూలీలకు స్పష్టంగా వినబడుతున్నాయి.


దూరంగా చీకట్లో సిగ్నల్ దీపాలు మెరుస్తున్నాయి.


"ఇప్పుడే ట్రాలీ వేసుకుని తిరిగొ [illegible] ప్రక్క నీరు బాగా [illegible]యింది. కొండల్లో బాగా వర్షం [illegible]ంది. [illegible]మూలు, కానాలు తెగవిం[illegible] పారుతున్నాయి. లైను మాత్రం ఎక్కడా దెబ్బతినలేదు. అక్కడక్కడ [illegible] జారిపోయిన చోట గేంగ్ [illegible] వేస్తారు. రోజల్లా ట్రాలీ తోసి [illegible] చెక్కలు లాగేస్తున్నా[illegible]" అంటూ చింతచెట్టు కింద మంట కాచుకుంటున్న ట్రాలీమేన్ రంగడు మిగతా కూలీలకి చెప్తున్నాడు.

"హలో...." చిన్న మేష్టరు గొంతు ........ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంటు కరకరలు.

"ఈ కేరళ చిన్న మేష్టరొకడూ— అబ్బా.... గొంతుకలో గుర్రం కరాక్కెట్టుకున్నట్టు ఒకటేగోల" అంటూ సింహాచలం చిరాగ్గా దుప్పటిని మరింత దగ్గరగా కప్పుకుంటూ ప్రక్కనున్న కర్రచెక్కని కాలుతున్న బొగ్గుల మీదికి విసిరి అలా కూర్చొనే ఎడమకాలితో తంతూ ఎగదోసి మంటని రాజేశాడు. కాలుతున్న రాక్షసి బొగ్గుల్లోనించి చిమ్మిన నల్లని పొగ మీదికి లేస్తూ వల్చబడి తెల్లబడుతూ మంచుతెరలా కప్పేస్తోంది. .... కారు వానన.... ముక్కులు మండుతున్నాయి. దగ్గుకుంటూ, పొగలో మండుతున్న కళ్ళకి చేతులు అడ్డంపెట్టుకుంటూ, చతికిలబడిన వాళ్ళు సర్దుకుంటూ దూరంగా జరిగి కూర్చుంటున్నారు.

"పిచ్చినా కొడకా! తడిసిపోయిన చెక్కేస్తావా" అంటూ ముక్కుచీదుకుంటూ కర్రచెక్కని బొగ్గుల్లో నుంచి






అష్టగ్రహకూటమి, నవగ్రహాల మహిమ, ఇళ్లల్లో ఇబ్బందులకి గ్రహశాంతి ఇందకా సగటు మానవుల గొడవ లోపాన్ని, కామాన్ని నిగ్రహించుకుని, పంచ మహా పాతకాలకు దూరంగా ఉంటూ, శ్రీరాముని దివ్యమంగళ విగ్రహాన్నే పూజించుకునేవాళ్ళకి రాముని అనుగ్రహమే పెద్దఅండ. దానిముందు ఈగ్రహాలశక్తి బలాదూర్. గాయత్రీ మంత్రాన్ని జపించే వాణ్ణి 'ఎగ్రమానికమ్మ' వంటి క్షుద్రశక్తులు ఏమీ చేయలేనట్లే, రాముణ్ణి నమ్ముకున్నవాళ్ళకు ఏలినాటి శనిలాంటి పీడలు హానికలిగించవు అని ధైర్యంగా ఉండవచ్చు."

తన చుట్టుప్రక్కల ఉండే కొన్ని దుష్టగ్రహాలను కూడా దృష్టిలో పెట్టుకుని త్యాగరాజుగారు ఈ కృతిని వ్రాసి ఉండాలి.

త్యాగయ్య ఎన్నో కృతులలో 'దేశాది' తాళం అనే ప్రత్యేక తాళాన్ని ఎన్నుకొన్నారు. నేటి గాయకులు దీన్ని విస్మరించి మామూలు ఆదితాళాన్నే వాడుతున్నారు. హరిదాసుల్లో కొందరికి ఈ దేశాది తాళం సుపరిచితమైదేనని ఒక సంగీతాభిమాని అంటున్నారు.

చక్రవాక రాగము - త్రిపుట తాళము (16)

పల్లవి ॥ ఎటుల బ్రోతువో తెలియ ఏకాంత రామయ్య ॥ఎటుల॥
అనుపల్లవి ॥ కటకట నా చరితము కర్ణ కఠోరమయ్య ॥ఎటుల॥
చరణం ॥ పట్టి గొడ్డురీతి భక్షించి తిరిగితి
పుట్టులోభుల నెల్ల పొట్టకై పొగడితి
దుష్టులతోగూడి దుష్కృత్యములు సల్పి
రట్టు చేసిన త్యాగరాజుని దయతో ॥ఎటుల॥

అచ్చోసిన ఆంబోతు (పట్టిగొడ్డు) అడ్డమైనచోట్ల తిరిగి, అన్నింటినీపాడు చేస్తుంది. దానిధ్యేయం తినడం కోసమే బ్రతకడం [Live to eat] అలాంటి బ్రతుకు బ్రతుకే కాదు. పామరుడి బ్రతుకూ అలాంటిదే.

కూటికోసం పనికిమాలిన పిసినారులను ఇంద్రుడు, చంద్రుడు అంటూ పొగిడి పబ్బం గడుపుకోవడం అనేది నాడూ ఉంది. నేడూ ఉంది. "ఆశ్రయింపు బావకు పద్య రత్నాల" కవులుచేసే పని ఇదే.

'ఏకాంత రామయ్య' అనే సంబోధనలో ప్రత్యేకత ఉంది. చేసిన తప్పులను ఒప్పుకోవడం ( Confession ) అనేది ఏ మతంలోనైనా "ఏకాంతంలో ఉన్న" దేవుడిలోగానీ, మత గురువులోగానీ మాత్రమే జరుగుతుంది. 'ఏకాంత రామయ్య' అనడంలో "నీవొక్కడివే దేవుడవు" అనే ప్రత్యేకార్థమూ ఉంది. నామ భేదంలో ఏకాంత రాముడనే దేవుడున్నాడని కొందరంటారు.

ఈ విధమైన ఆక్రోశానికి చక్రవాక రాగం అతికినట్లుగా సరిపోయింది.

కాళ్ళు వణుకుతున్నాయి. బ్రిడ్జి క్రింద లోతుగా పారుతున్న జలప్రవాహవేగాన్ని చూడలేకపోతున్నాడు. అలా నడుస్తూనే లైనుని, కాలాని పరీక్షగా చూస్తున్నాడు. "ఫరవాలేదు లైను దిట్టంగానే ఉంది" అనుకున్నాడు.

బ్రిడ్జి మీద నుంచి కనుచూపు మేర వరకూ చూస్తున్నాడు. ఎర్రిగడ్డ వరద వెన్నెలలో దూరంగా తళతళ మెరుస్తూ, ఆయాసంతో ఎగిరిపడుతూ దగ్గరౌతూ ఉంగలు ఉంగలుగా చుట్టుకుని పొర్లుకొస్తూ, కానాలో ప్రవేశిస్తున్నప్పుడు గట్ల మధ్య ఇరుక్కుపోయి, రెచ్చిపోతూ గట్లని ఢీకొట్టుకొంటూ. ఎగసిపోతూ. బ్రిడ్జి స్తంభాలని గుద్దుకుంటూ, తోసుకుంటూ శివాలెత్తినట్లు ఉరకలేస్తూ పారుతోంది.

దుంగలు. చచ్చిపోయిన జంతు కళేబరాలు, గడ్డి. వేళ్ళతో తేలుతున్న చెట్లు వరదప్రవాహంలో కొట్టుకొస్తూ స్తంభాలని ఢీకొంటూ వల్టీలు కొడుతూ గిరగిర తిరుగుతున్నాయి. దూరంలో నీరు కోసేసిన గెడ్డ ఒడ్డున తుప్పల్లో ఇరుక్కున్న గేదెపెయ్య కళేబరంవెన్నెల్లోకనిపిస్తుంది. వెన్నెల్లో ఒడ్డున వరద నీళ్ళ నురుగులు గట్లను నాకుతున్నాయి.

బ్రిడ్జి దిగి లాంతరుకాంతిలో డేంజరు మార్కు చూశాడు- ఎర్రగీత దాటలేదు. ఫరవాలేదు—అనుకున్నాడు. గట్టు ప్రక్కకానా హోరులో చెవులువినిపించడంలేదు. లాంతరు వెలుగులో గట్టున రాళ్ళ సందుల్లోనుంచి పాములు తలలు బయటకుపెట్టి పలపల నాలికలు చాచుకుంటూ చూస్తున్నాయి. అక్కడ అలా ఒంటరిగా ఉండడం కొంచెం భయం వేసింది. గబ గబా గట్టెక్కి పంతెన దాటుకుంటూ మధ్యలో ఆగాడు. కుక్క 'కుంయ్' 'కుంయ్' మని కానా దగ్గర అరుస్తోంది. కానా ఎక్కి స్లీపర్లు దాటబోతూ క్రింద నీటి అలజడి చూసి అదిరిపోతూ తోక ముడుచుకుని వెనక్కిపోతోంది. నిస్సహాయంగా అరుస్తోంది.

"పొట్టిది స్లీపర్లు దాటలేక జడిసిపోతోంది" అని వెనక్కి వచ్చాడు. దీనంగా మొరుగుతున్న దాని కళ్ళల్లోకి చూశాడు. లాంతరు క్రింద పెట్టి కుడి చేత్తో దాన్ని అమాంతంగా ఎత్తుకుని చంటి

కాఫీ రాగము - ఝంపెతాళము (22)

పల్లవి ॥ మీ వల్ల గుణదోషమేమి? శ్రీరామ ॥మీ॥
అనుపల్లవి ॥ నా వల్లనేగాని నళిన దళనయన ॥మీ॥
చరణాలు ॥ బంగారు బాగుగా పదివన్నె కాకుంటె- అంగలార్చుచు బచ్చ
నాడుకోనేల? ॥మీ॥
తన తనయ ప్రసవవేదన కోర్వలేకుంటె- తనదు అల్లునిపై అహంకార
పడనేల ॥మీ॥
ఏ జన్మమున పాత్రమెరిగి దానంబీక- పూజింప మరచి వేల్పుల
నాడుకోనేల? ॥మీ॥
నా మనసు నా ప్రేమ నన్నలయజేసిన- రాజిల్లు శ్రీ త్యాగరాజనుత చరణ
॥మీ॥

"బంగారం వన్నె తక్కువది అయినప్పుడు నగ సరిగారాదు, అందుకని కంసాలిని తిట్టితే ఏం ప్రయోజనం? అమ్మాయి పురిటినొప్పులు పడుతోంటె ఇదంతా అల్లుడు చేసినపని అని అతన్నొక్కణ్ణే తిట్టుకోవడం ఏం సబబు? ఏ జన్మలోనో అపాత్రులకు దానంచేసి ఉంటాను. ఆ కారణంగా ఇప్పుడు బాధ పడుతున్నాను. నా మనస్సు, వ్యామోహం నన్ను పెడత్రోవ పట్టించాయి. దాంలో పూర్తిగా అలసిపోయాను. దీని కంతటికీ నుస్వేకారణంఅని ఇంతకు ముందు తిట్టి ఉంటే దానికి లెంపలు వేసుకుంటున్నాను"

భక్తుడి ముఖ్యలక్షణమైన అంతర్ముఖత్వానికి (Introspection) గల ప్రాముఖ్యతను ఈ కృతి దృష్టాంతాలతో వివరిస్తోంది. దైనందినవ్యవహారాల్లోని ఉదాహరణలతో, సున్నితమైన హాస్యంతో ఉన్న సొంపైన రచన ఇది.

త్యాగయ్య కాలంనాటికి హిందూస్తానీ కాఫీరాగం వాడుకలో లేదు. దాదాపు పదమూడు కీర్తనలను కర్ణాటక సంప్రదాయంలోని కాఫీ రాగంలో ఆయన వ్రాయగా, ఒక్కపాటను కూడా అసలు రాగంలో నేడు గాయకులు పాడడంలేదు. "నిత్యరూప", "యోచనా కమలలోచనా" వంటి కృతులు దానికి దగ్గరగావున్న "దర్బారు" రాగంలోకి మారిపోగా, మిగిలినవి 'హిందూస్తానీ కాఫీ'రాగంలోకి మారిపోయాయి. అసలు కాఫీ రాగ స్వరూపం మారిపోకుండా ముత్తుస్వామిదీక్షితర్ మాత్రం లౌక్యంగా తన కీర్తనల్లోనే రాగంపేరు కూడా ఇమిడ్చి జాగ్రత్తపడగలిగాడు.

మధ్యమావతి రాగము - రూపకతాళము (22)

పల్లవి ॥ అలక లల్లలాడగగని ఆ రాణ్ముని ఎంత పొంగెనో ॥అలక॥
అనుపల్లవి ॥ చెలువు మీరగను మారీచుని మదమణచే వేళ ॥అలక॥
చరణం ॥ ముని కనుసైగ తెలిసి శివ ధనువును విరిచే సమయ
మున త్యాగరాజ వినుతుని మోమున రంజిల్లు ॥అలక॥

రాముడు కారణజన్ముడు సీతాకల్యాణం నాటికి అతనిది "నూనూగు మీసాల నూత్నయవ్వనము". రాజకుమారుడు కాబట్టి గిరజాల జుట్టుంది. అది (అలకలు) మరింత కదిలి చూపరులకు మనోజ్ఞంగా ఉండడం సహజం. రాజఋషి (రాణ్ముని) అయిన విశ్వామిత్రుడు దశరథుణ్ణి ఒప్పించి రాక్షస సంహారం కోసం, ఆ తరువాత సీతను అతడికిచ్చి పెళ్ళి చేయడం కోసం తనతో తీసుకొని వెళ్ళాడు. ఆ అందాల రాముడు తనతో రావడమే ఎంతో అదృష్టంగా భావించాడు విశ్వామిత్రుడు.

క్షత్రియుడికి నైజలక్షణం వీరం. తాటకిని సంహరించినపుడు, మారీచుని వేయి ఆమడల దూరానికి విసిరేసినప్పుడు, విశ్వామిత్రుని ఆజ్ఞను అనుసరించి శివుని విల్లును ఎక్కుపెట్టడంలోను తన శౌర్య ప్రతాపాలను ఎంతో గొప్పగా ప్రదర్శించాడు రాముడు. ఆ సందర్భంలో అతడి ముంగురులు అల్లలాడాయి. "అటువంటి సమయంలో వాటి కదలికవలన వన్నెహెచ్చిన అతడి ముఖాన్ని చూడటానికి ఎంతో

పిల్లలా చంకన వేసుకున్నాడు. బక్కగా ఉన్నా బరువుగా ఉంది దాని శ్వాస కుక్క కంపు కొడుతోంది. ఎడమ చేతితో లాంతరు తీసుకుని కుక్కని మోసుకుంటూ దాని బరువుని తమాయించుకుంటూ పట్టి పట్టి అడుగులు వేసుకుంటూ స్లీపర్లు దాటుకుంటూ నడుస్తున్నాడు. వెన్నెలలో వంతెన మీద కుక్కతో నడుస్తున్న పైడయ్య చీకటితో చెక్కిన శిల్పంలా కనిపిస్తున్నాడు. అలా దాటుకుంటూ బ్రిడ్జి దాటాడు. కుక్కని దింపి తిమ్మిరెక్కుతున్న చేతుల్ని విదుల్చుకున్నాడు. కుక్క కూడా బద్ధకంగా ఒళ్ళు విదుల్చుకుంది.

పైడయ్య లాంతరుతో చుట్ట వెలిగించాడు. పొగ వదులుతూ కాస్సేపు వెన్నెలలోకి కొండలమీదికి చూస్తూ నిల్చున్నాడు. కుక్క 'గుర్ గుర్' మంటూ పట్టాల మీది కి దృష్టి కేంద్రీకరించుకుంటూ కోపంగా అరుస్తోంది దాని మెడమీద వెంట్రుకలు నిక్కబొడుచుకుని వెన్నెట్లో మెరుస్తున్నాయి. ఆవేశంతో ఒళ్ళంతా వణుకుతోంది. పళ్ళికిలించుకుంటూ దేనిమీదకో కలబడిపోతున్నట్లు ముందుకు అడుగు వేస్తూ తమాయించుకుని కసిగా మొరుగుతోంది.

వెన్నెలవెలుగులో రైలుపట్టాల మీద నుంచి పెద్దకొండచిలువ భారంగా పాకురుకుంటూ దాటుతోంది అదిచూసిన పైడయ్య కుక్క మెడమీద చర్మం పట్టుకుని ముందుకుపోకుండా అదుపుచేస్తున్నాడు. అది విదిలించుకోడానికి గింజుకుంటోంది. పట్టాలుదాటి తుప్పల్లోనుంచి జరజరమని పాకురుతున్న కొండచిలువ శబ్దం దూరమౌతూ ఆగిపోయేవరకూ కుక్కని అలాగే పట్టి ఉంచాడు.

'వరదల్లో కొండచిలువ కొండల్లో నుంచి కొట్టుకొచ్చుంటుంది' అనుకున్నాడు.

'కుక్కలంజ పొట్టదైనా ఎంత వవురషం' అని మనస్సులో ముద్దుగా తిట్టుకుంటూ నడక ప్రారంభించాడు. ఎర్రిగడ్డకానాలో నీటిగర్జన రానురాను దూరమవుతోంది.

లైను గట్ల మీది నుంచి, సిమెంటు తూములమీదినుంచి పట్టాలమీద ఎక్కుతూ దిగుతూ నడుస్తున్నాడు. చూపు లైనుమీద పరిశీలనగా పరుగెత్తుతోంది.

